# WEC - SAVITRI BAI PHULE (2021 - 2022)

## ప్రభుత్వ సిటీ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి



కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సాధికారిత విభాగం సభ్యులు

చార్మినార్, జనవరి 3 ప్రభాతవార్త : పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ శశికళ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 191వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.ప్రభుత్వ సిటీ కళాశాలకు చెందిన అధ్యాపకులు సుదేష్ణ,తిరుపతయ్య,సుజాత, అన నూయ,శ్రీదేవిలు స్వర్గీయ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రతో పాటు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం గురించి వివరించారు.సిటీ కళాశాల ప్రిన్సిపాల్ బాల భాస్కర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను మన మంతా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కళాశాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత సభ్యులు సుజాత,నర్మద,శ్రీదేవి,ఝాన్సీ రాణి, పావ ని, వేదవతి, పలువురు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి ఫులె జయంతి

**నారాయణగూడ, న్యూస్‌టుడే:** మహిళలు చదువుకుంటే సమాజంలో సమానత్వం, సాధికారత సాధ్యమని పోరాడిన ధీశాలి సావిత్రిబాయి ఫులె అని వక్తలు కీర్తించారు. పీడీఎస్‌యూ, నిజాం కళాశాల కమిటీ ఆధ్వర్యంలో సోనాబోయినా రాకేష్ అధ్యక్షతన సోమవారం నిజాం కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి ఫులె జయంతి నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అనీల్, కార్యదర్శి గడ్డం శ్యామ్, నిజాం కళాశాల పీడీఎస్‌యూ సభ్యులు తిరుపతి, ప్రమోద్, ఉదయ్, సాయివిజయ్ తదితరులున్నారు.

**కార్వాన్:** కార్వాన్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తాళ్లగడ్డలోని ఫులె విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్ పాల్గొని నివాళి అర్పించారు. కురుమసంఘం కార్వాన్ నియోజకవర్గ అధ్యక్షుడు సోమాని వెంకటేశ్‌తో పాటు వివిధ బీసీ సామాజిక వర్గాల ముఖ్య ప్రతినిధులు కొల్హారి అనిల్‌కుమార్, అడ్కి మల్లికార్జున్, శ్రీనివాస్, సి.శంకర్ పాల్గొన్నారు.

**చాంద్రాయణగుట్ట:** చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీ చత్రినాక వద్ద జయంతి నిర్వహించారు. జాతీయ బంజారా మిషన్ ఇండియా అధ్యక్షుడు కృష్ణానాయక్, చైతన్య యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**విజయనగర్‌కాలనీ:** విజయనగర్‌కాలనీ సెయింట్ ఆన్స్ బాలికల పాఠశాలలో



సిటీ కళాశాలలో నివాళి అర్పించిన అధ్యాపకులు తిరుపతయ్య, సుదేష్ణ, సుజాత, అనసూయ, శ్రీదేవి

జయంతి వేడుకల్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ సిస్టర్ విజయరాణి, తెలుగు బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.శ్రీధర్ పాల్గొని నివాళి అర్పించారు.

**చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాల మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్ బాలభాస్కర్, ఉపాధ్యాయులు సుదేష్ణ, తిరుపతయ్య, సుజాత, అనసూయ, శ్రీదేవి తదితరులు హాజరై నివాళి అర్పించారు.